మంగళవారం
19 మే 2026
సంపుటి: 18 సంచిక:118
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

## పాక్ సైన్యం ఊచకోత

**35 మంది బలూచ్ ఉగ్రవాదుల హతం**
**సైన్యం అదుపులో ముగ్గురు కీలక కమాండర్లు**



## గడువులోగా ప్రాజెక్టులు



**- పోలవరం ఎడమ కాల్వ చంపావతి లింక్ పై అధ్యయనం**
**జలవనరుల శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబునాయుడు**

అమరావతి : నిర్దేశిత గడువులోగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో జలవనరులశాఖ, పోలవరం ప్రాజెక్టుల పనులపై సిఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకారం ప్రాజెక్టుల నిర్మాణం, శంకుస్థా పనలు చేపట్టడంతోపాటు ప్రాధాన్యతా

వివరాలు2లో..

## మరింత పాతాళంలోకి రూపాయి

న్యూఢిల్లీ : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ నూతన రికార్డ్‌ను చవి చూసింది. పెరుగుతున్న ముడి చమురు ధరలు, అమెరికా డాలర్ బలోపేతం కావడం వల్ల భారతీయ రూపాయి సోమవారం ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఏకంగా 54 పైసలు క్షీణించి 96.35 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ప్రారంభంలోనే 96.19 వద్ద బలహీనంగా ఓపెన్ అయి, ఒక దశలో అత్యంత కనిష్టంగా 96.39 మార్కును తాకింది. గడిచిన శు క్రవారం 95.81 వద్ద ముగిసింది. అమెరికా-ఇరాన్ మధ్య నిరంతరాయంగా కొన సాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అంత ర్జాతీయ మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయని ఫారెక్స్ వ్యాపారులు తెలిపారు.



చమురు ధరలు విపరీతంగా ఎగబాకడం వల్ల భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి డాలర్లు బయటకు వెళ్లడం భారీగా పెరిగింది; దీనికి తోడు విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు కూడా భారత

వివరాలు2లో..

## న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో
# నమ్మకమైన భాగస్వామిగా ఏపీ




దిల్లీ: భవిష్యత్ న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌ను నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడమే తమ ధ్యేయమని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఇది కీలకంగా మారుతుందని చెప్పారు. దిల్లీలో న్యూక్లియర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఈఐ), యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా' సదస్సుకు లోకేశ్ అతిథిగా హాజరై మాట్లాడారు. భారత్-అమెరికా సహకారం ఇప్పటికే సాంకేతికత, రక్షణ, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో మార్పులు తెచ్చిందన్నారు. ఆ వ్యూహాత్మక భాగస్వామ్యంలోని తదుపరి ప్రధాన అధ్యాయం న్యూక్లియర్ ఎనర్జీ కాగలదని తాను బలంగా నమ్ముతున్నట్లు చెప్పారు. భారత్‌లో ఇంజినీరింగ్ ప్రతిభ, తయారీ రంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయని మంత్రి లోకేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక ఇన్‌ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు.

ముఖ్యంగా ఏపీకి ఎన్నో అదనపు ప్రయోజనాలు ఉన్నాయని మంత్రి వివరించారు. ఏపీలో సువిశాలమైన తీరప్రాంతం, శక్తిమంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విస్తృతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్ఠాత్మక పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నామని చెప్పారు. కొత్త పారిశ్రామిక కారిడార్లను నిర్మిస్తున్నామని.. ఎలక్ట్రానిక్స్ తయారీ సామర్థ్యాన్ని పెంచుకుంటున్నామని తెలిపారు. వివిధ రకాల రెన్యువబుల్ ఎనర్జీ సాధనకు ఆ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నామని లోకేశ్ తెలిపారు. విశాఖను ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని.. 6 గిగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు పోర్టు సిటీలో రాబోతున్నాయని వివరించారు. డేటా సెంటర్ల చుట్టూ తయారీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో రెన్యూవబుల్స్, స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ ఇన్‌ఫ్రా, మ్యానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్, గ్రిడ్ ఆధునికీకరణ రంగాల్లో సుమారుగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

## మోదీకి స్వీడన్
# అత్యున్నత పురస్కారం

**భారత ప్రధానిగా అరుదైన ఘనత**



## కేబీఆర్ పార్కు పరిధిలో చెట్లను నరకొద్దు

**సుప్రీం కోర్టు ఆదేశం**
**పార్కు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై విచారణ**
**1300 చెట్లను నరికేస్తున్నారని పిటిషన్**
**తదుపరి విచారణ జూలై 27కు వాయిదా**



న్యూఢిల్లీ, మే 18: హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కు వద్ద ఫ్లఓవర్ నిర్మాణంపై సోమ వారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో తదుపరి విచారణ వరకు చెట్లను కొట్టేయొద్దని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. పార్కు పరిధిలో పర్యావరణ సున్ని త ప్రాంతంలో

వివరాలు2లో..

# మా స్టడీ మెటీరియల్ నుంచే 180 ప్రశ్నలు

**-నిరూపణ కావాలంటే ఇప్పుడే చూపిస్తా-నాసిక్ ఆర్సీసీ డైరెక్టర్ శివరాజ్ వ్యాఖ్యలు**
**-ఓ వీడియో ఫుటేజీ ఆధారంగా నిందితుడి అరెస్ట్‌మొబైల్‌లో లీక్ అయిన ప్రశ్నాపత్రం గుర్తింపు**
**-ల్యాప్‌టాప్, గ్యాడ్జెట్స్, కీలక పత్రాల స్వాధీనం**




ముంబై, మే 18: నీట్ యూజీ పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీ కేసు విచారణ వేగవంతమైంది. సీబీఐ లోతైన విచారణ చేపడుతూ తాజాగా మహారాష్ట్రలోని ఒక కోచింగ్ సెంటర్ బండారం బట్టబయలు చేసింది. ప్రశ్నాపత్రంలో మా కోచింగ్ సెంటర్ రూపొందించిన స్టడీ మెటీరియల్ నుంచే 180 ప్రశ్నలు వచ్చాయి. మీకు నిరూపణ కావాలంటే ఆ ప్రశ్నలు స్టడీ మెటీరియల్‌లో ఎక్కడెక్కడ ఉన్నాయో చూపిస్తా' అంటూ నాసిక్‌లోని రేణుకాయ్ కెరీర్ సెంటర్ (ఆర్సీసీ) డైరెక్టర్ శివరాజ్ రఘునాథ్ మొతేగాంకర్ కొందరితో మాట్లాడిన వీడియో ఫుటేజీ ఆధారంగా సీబీఐ అధికారులు సోమవారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి మొబైల్‌లో ముందే లీక్ అయిన నీట్ ప్రశ్నాపత్రాన్ని గుర్తించారు. వెంటనే స్టడీమెటీరియల్, కీలక పత్రాలు, మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్, ఇతర గ్యాడ్జెట్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు పరీక్షకు ముందే అభ్యర్థుల నుంచి సొమ్ము రాబట్టుకుని, పేపర్ లీక్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడి వెనుక పెద్ద ముఠా ఉందని సీబీఐ అనుమానిస్తున్నది. విచారణలో ముఠాను పట్టుకునే పనిలో సీబీఐ పడింది. తాజా అరెస్ట్‌తో ఈ కేసులో అరెస్టున

వివరాలు2లో..

## హర్మూజ్ నిర్వహణకు కొత్త సంస్థ

**-- అధికారికంగా ప్రకటించిన ఇరాన్**
**-- అమెరికా ప్రతిపాదనపై స్పందించామని వెల్లడి**



### ఖరీఫ్ సాగునీటి
## విడుదలకు షెడ్యూల్



# మరో 20 మంది మంత్రులూ ప్రమాణం

**గవర్నర్ ఆర్లేకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం**
**-ఏఐసీసీ చీఫ్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్, ప్రియాంక, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరు**



త్రివేండ్రం, మే 18: కేరళం నూతన ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా సోమవారం ఉదయం వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ఆధ్వర్యంలో త్రివేండ్రంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో మరో 20 మంది మంత్రులు కూడా ప్రమాణం చేశారు. 10 ఏళ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) మళ్లీ అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్ర రాజకీయ చరిత్రలో పూర్తిస్థాయి మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రమాణ స్వీకారోత్సవానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కేరళం మాజీ సీఎం పినరయి విజయన్, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్ తదితరులు హాజరయ్యారు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం ముగిసిన తర్వాత సీఎంతోపాటు మంత్రులంతా లోక్‌భవన్‌లో గవర్నర్ ఇచ్చిన విందుకు హాజరయ్యారు. అక్కడి నుంచి నేరుగా సెక్రటేరియట్‌కు చేరుకుని మొదటి క్యాబినెట్ సమావేశంలో

వివరాలు2లో..

## మరింత పాతాళంలోకి రూపాయి

మొదటి పేజీ తరువాయి

మార్కెట్ల నుండి తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటూ డాలర్లను వెనక్కి తీసుకెళ్తుండటం రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. అమెరికా ట్రెజరీ బాండ్ల ఆదాయం పెరగడం, అంతర్జాతీయ ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో రాబోయే రోజుల్లో కూడా రూపాయి విలువ మరింత బలహీనపడే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## కేబీఆర్ పార్కు పరిధిలో చెట్లను నరకొద్దు

మొదటి పేజీ తరువాయి

25 నుంచి30 మీటర్ల పరిధిలో ఉన్న చెట్లను కొట్టేయొద్దని ఆదేశిం చింది. ఈ పనుల కోసం పార్కు పరిధిలో సుమారు 1,300 చెట్లు నరికేస్తున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాది వివేక్రెడ్డి వాదిం చారు.ప్రణాళిక ఏమైనా ఉందా? చెట్లు తొలగించకుండా నిర్మించవచ్చా? అని న్యాయ స్థానం ప్రశ్నించింది. అలాంటిదేమి లేదని న్యాయవాది వివేక్రెడ్డి కోర్టుకు తెలిపారు. వాస్తవానికి ప్రభుత్వమే చెట్లను తొలగిస్తోందని.. రాత్రి, పగలు తేడా లేకుండా చెట్లు నరుకుతున్నారని వివరించారు. పర్యావరణ సున్ని ప్రాంతంలో చెట్లు నరకొద్దని అభివృద్ధి బోర్డు చెప్పిందన్నారు. వాదనల అనంతరం ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖలకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ ను జులై 27కి వాయిదా వేసింది.

## పాక్ సైన్యం ఊచకోత

ఇస్లామాబాద్, : పాకిస్తాన్లో భద్రతా దళాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. బలూచిస్తాన్ ప్రాంతంలో జరిగిన ఉమ్మడి దాడిలో 35 మంది తిరుగుబాటుదారులు హతమయ్యారు. ఈ ఆపరేషన్లో ముగ్గురు కీలక కమాండర్లను సైన్యం సజీవంగా పట్టుకుంది. బలూచిస్తాన్లోని మంగ్లా జర్గూన్ ఘర్ ప్రాంతంలో కొన్ని రోజులుగా ఈ నిఘా ఆధారిత చర్యలు కొనసాగుతున్నాయి.ఈ విషయా న్ని బలూచిస్తాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి షాహిద్ రింద్ అధికారికంగా ధ్రువీకరించారు. క్వెట్టా నగరంలో జరిగిన ఒక మీడియా సమావేశంలో ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. మే 13వ తేదీన ఈ భారీ సైనిక ఆపరేషన్ ప్రారంభమైంది. నాలుగు రోజులుగా ఇరువర్గాల మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు జరుగుతున్నాయి.ఈ ఎదురుకాల్పుల్లోనే భారీ సంఖ్యలో ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆపరేషన్లో ముగ్గురు కీలక కమాండర్లను సైన్యం అదుపులోకి తీసుకుంది. సరిహద్దుల అవతలి నుంచి జరిగిన భీకర దాడుల వల్ల చమన్ ప్రాంతంలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. అక్కడి స్థానిక ప్రజలు శిథిలాల మధ్య భయాందోళనలతో కాలం గడుపుతున్నారు. ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల కదలికలను అణచివేయడానికి సైన్యం గాలింపు చర్యలను మరింత తీవ్రం చేసింది.

## మరో 20 మంది మంత్రులూ ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. మంత్రులు వీరే..కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రివర్గంలో రమేష్ చెన్నితల, సన్నీ జోసెఫ్, కె.మురళీధరన్, ఏపీ అనిల్కుమార్, పీసీ విష్ణునాథ్, టీ సిద్ధిఖీ, బిందుకృష్ణ , కేప తులసి, రోజీ ఎం.జాన్, ఎం.లిజు, ఓజే జనీష్కు చోటు దక్కింది. మిత్రపక్షాల్లో ఇండియన్ నియన్ ముస్లిం లీగ్ (ఐఎంఎల్) నుంచి పీకే కుహాలికుట్టి, ఎన్.షంసుద్దీన్, కేఎం షాజీ, పీకే బషీర్, వీఈ అబ్దుల్ గఫూర్, 'కేరళ కాంగ్రెస్ – జోసెఫ్' నుంచి మోన్స్ జోసెఫ్, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ షిబు బేబీ జాన్, 'కేరళ కాంగ్రెస్ – నుంచి అనూప్ జాకబ్, సీపీఐ నుంచి సీపీ జాన్కు చోటు దక్కింది.వీరిలో షిబు బేబీ జాన్, సీపీ జాన్ భగవంతుడి పేరిట కాకుండా, దృఢ నిశ్చయంతో ప్రమాణం చేస్తున్నామని ప్రకటించారు. అలాగే, ఆంగ్లంలో ఒక్క కె.మురళీధరన్ మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. మిగిలిన వారంతా మారి మాతృభాష మల యాళంలో ప్రమాణం చేశారు. మంత్రివర్గంలో మొత్తంగా ఇద్దరు మహిళలకు, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ)కు చెందిన ఇద్దరు నేతలకు చోటు లభించింది. రమేష్ చెన్నితలకు విజిలెన్స్, హోంశాఖలు, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుందిక్యాబినెట్ నిర్ణయాలు ఇవేముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత కొత్త ప్రభుత్వం ఆధ్వర్యంలో తొలి క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం సతీశన్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆశావర్కర్ల గౌరవ వేతనం రూ.వెయ్యి చొప్పున పెంచుతామని వెల్లడించారు. 2023లో యువజన కాంగ్రెస్ నేతలపై జరిగిన దాడులపై ప్రత్యేక విచారణ బృందం (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

## లాసెట్లో 80శాతం ఉత్తీర్ణత

అమరావతి : న్యాయవిద్య కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్-2026లో 80శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ నెల 4వ తేదీన నిర్వహించిన ఈ పరీక్ష ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా సోమవారం విడుదల చేశారు. రెండేళ్ల కోర్సు పిజిఎల్సెట్కు 2,235 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 1904 మంది హాజరవ్వగా 1752 (92.02శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. మూడేళ్ల కోర్సు బిఎల్/ఎల్ఎల్బికి 22,284 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 17,533 మంది పరీక్ష రాయగా, వీరిలో 13,863(79.07శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఐదేళ్లకు సంబంధించిన బిఎల్/ఎల్ఎల్బి కోర్సుకు 5,502 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 4,559 మంది పరీక్షకు హాజరవ్వగా 3582 (78.57శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మూడు కోర్సులలో కలిపి 80శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

# గడువులోగా ప్రాజెక్టులు

మొదటి పేజీ తరువాయి

క్రమంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. . ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో 25 ఇరిగేషన్ ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్ ను ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా వాటికి మరో 11 ప్రాజెక్టులను చేరుస్తున్నట్లు తెలిపారు.ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, సివిల్ వర్క్స్ వంటి వాటికి నిధుల కొరత లేకుండా చూడాలని ఆర్థిక శాఖ అధికారులను సూచించారు. పోలవరం ఎడమ కాల్వ చంపావతి లింక్ పై అధ్యయనం చేయాలని, ఎంత ఖర్చవుతుందో అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. ఈ ఏడాది జూలై నెల నుంచి పురుషోత్తపట్నం ఎత్తిపోతల ద్వారా ఎడమ కాలువ నుంచి నీరు అందివ్వాలని, ఎడమకాలువ నీరు మేఘాద్రిగడ్డకు పోలవరం జలాలు తీసుకువెళ్లాక అక్కడి నుంచి వంశధార-నాగావళి-చంపావతి వరకూ నీరు వెళ్లేలా చూడాలని తెలిపారు.మేఘాద్రి గడ్డ నుంచి చంపావతి లింక్ కు ఎంత వ్యయం అవుతుందో అధ్యయనం చేయాలన్నారు. పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం అందించే విషయంలో చట్టప్రకారం ముందుకు వెళ్లాలని, 2027 ఏప్రిల్ నాటికి నిర్వాసితుల తరలింపును పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎలాంటి వివాదాలూ లేకుండా ఆర్ అండ్ ఆర్ వేగంగా పూర్తి కావాలని, పోలవరం స్పిల్ వే దిగువన ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సూచించారు. బెస్ట్ టూరిజం ప్రాంతంగా పోలవరం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం ఉండాలని అన్నారు.వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ జూలై నాటికి పూర్తి చేయాలని, పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్ బ్యాలెన్సు పనులు వేగంగా పూర్తి కావాలి. అడవిపల్లి, శ్రీనివాసపురం నుంచి నీవా కాలువ ద్వారా చిత్తూరుకు నీరు వెళ్లేలా చూడాలన్నారు. అంతరాష్ట్ర సమస్యలు లేకుండా ప్రాజెక్టులు పూర్తి చేసుకోవాలని, నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయమై కేంద్రంతో మాట్లాడాలని తెలిపారు. గోదావరి-కావేరి అనుసంధానం పైనా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సిఎం అధికారులనుఆ దేశించారు.

## మా స్టడీ మెటీరియల్ నుంచే 180 ప్రశ్నలు

మొదటి పేజీ తరువాయి

వారి సంఖ్య 10కి చేరింది.పుణె లెక్చరర్ మనీషాపై వేటునీట్ ప్రశ్నాపత్రంలోని జీవశాస్త్ర ప్రశ్నాపత్రం లీకేజీకి పాల్పడిందంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న పుణె మోడ్రన్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ కళాశాల అధ్యాపకురాలు మనీషా గురునాథ్ మంధారేపై సోమవారం యాజమాన్యం వేటువేసింది. ఆమెను తక్షణం విధుల్లోంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. మహారాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ ఉద్యోగుల నిబంధనల ప్రకారం ఆమెపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది. పేపర్ లీకేజీకి తమ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. సస్పెన్షన్ నిర్ణయాన్ని పుణె విద్యాశాఖ కమిషనర్తో పాటు ఉన్నతాధికారులకూ లిఖితపూర్వకంగా నివేదించామని వెల్లడించింది. సీబీఐ విచారణకు తమ విద్యాసంస్థ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపింది. ప్రస్తుతం నిందితురాలు 14 రోజుల సీబీఐ కస్టడీలో ఉంది. పేపర్ లీకేజీ విషయంలో ఆమె విచారణ ఎదర్కొంటున్నది.కేంద్ర మంత్రిపై ప్రివిలేజ్ మోషన్ నీట్ యూజీ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) పనితీరుపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇచ్చిన నివేదికలోని సిఫార్సులను కేంద్ర విద్యాశాఖ ఎందుకు అమలు చేయలేదని ఓ మీడియా ప్రతినిధి ఇటీవల ఆయన్ను ప్రశ్నించగా, ఆ కమిటీలో ప్రతిపక్ష సభ్యులు ఉంటారని, వారు కొన్ని విషయాలను, వారికి కావాలనుకున్నట్లు రాస్తారని వ్యాఖ్యానించారు.దీంతో ఈ వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. పార్లమెంటరీ కమిటీని ఉద్దేశించి కేంద్ర మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారని, అవి పార్లమెంటరీ వ్యవస్థ గౌరవాన్ని తగ్గించేలా ఉన్నాయంటూ సోమవారం రాజ్యసభలో కాంగ్రెస్ చీఫ్ విప్ జైరాం రమేష్ రూల్ సభా హక్కుల ఉల్లంఘన (ప్రివిలేజ్) నోటీసు ఇచ్చారు.

లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసేలా కేంద్ర విద్యాశాఖలో లోపాలున్నాయని, ఆ లోపాలను కప్పిపుచ్చుకునేందుకే కేంద్రమంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర రాజీనామా చేయాలనే డిమాండ్లు వస్తున్న తరుణంలో ఈ పరిణామం చర్చనీయాంశమైందికేంద్ర ప్రభుత్వానిది ఘోర వైఫల్యం: రాహుల్గాంధీ పేపర్ లీకేజీకి తావులేకుండా పరీక్షలు నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఏఐసీసీ అగ్రనేత 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైందని పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని నిప్పులు చెరిగారు. అలాగే, సీబీఎస్ఈ త్రిభాషా విధానంపైనా రాహుల్ స్పందించారు. భాషల పేరిట విద్యార్థుల ఒత్తిడి మోపడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ మతిలేని నిర్ణయాల కారణంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.నాందేడ్లో 8 గంటలు సోదాలునాందేడ్లో సోమవారం సీబీఐ అధికారులు సుమారు 8 గంటల పాటు సోదాలు నిర్వహించారు. కుమార్తె కోసం రూ.5 లక్షలు చెల్లించి నీట్ ప్రశ్నాపత్రం కొన్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న భారావ్ కదమ్ నివాసాన్ని జల్లెడ పట్టారు. సోదాల్లో కీలక పత్రాలను, ఆర్థిక లావాదేవీల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. లావాదేవీల వెనుక ఉన్న దళారుల పాత్రపై లోతైన విచారణ చేపడుతున్నారు. తదుపరి విచారణ కోసం పుణె సీబీఐ కార్యాలయానికి హాజరుకావాలని కదమ్ కుటుంబానికి నోటీసులు జారీ చేశారు. రాజస్థాన్ పోలీసుల ప్రాథమిక విచారణ ఆధారంగా మొదలైన సీబీఐ విచారణ క్రమంగా మహారాష్ట్రకు చేరింది. పుణె, నాసిక్, లాతూర్, నాందేడ్ నగరాల కేంద్రంగానే లీకేజీ నెట్వర్క్ బయటపడుతుండటం గమనార్హం.

## హార్ముజ్ నిర్వహణకు కొత్త సంస్థ

టెహ్రాన్ : అంతర్జాతీయ రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి నిర్వహణకు గానూ కొత్త సంస్థను ఏర్పాటు చేసినట్లు ఇరాన్ సోమవారం ప్రకటించింది.అమెరికా, ఇజ్రాయిల్ దాడి తరువాత ఆ మార్గం గుండా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. అనంతర పరిణామాల్లో ఆ మార్గం గుండా ప్రయాణం చేసే నౌకల నుండి టోల్ వసూలు చేయాలని ఇరాన్ నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం జాతీయ భద్రతా మండలి తన అధికార ఎక్స్ ఖాతాలో జలసంధిలో నౌకల రాకపోకలను పర్యవేక్షించేందుకు కొత్త సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. ఈ పోస్టును పర్షియన్ గల్ఫ్ జలసంధి అథారిటీ (పిజిఎస్ఎ)తో పంచుకుంది. రివల్యూషనరీ గార్డ్స్ నావికాదళం కూడా ఈ పోస్టును పంచుకుంది. యుద్ధాన్ని ముగించడానికి ఉద్దేశించి అమెరికా చేసిన కొత్త ప్రతిపాదనపై తాము స్పందించామని అంతకుముందు ఇరాన్ తెలిపింది. వాషింగ్టన్ డిమాండ్లు అతిగా వున్నాయని ఇరాన్ మీడియా వ్యాఖ్యానించింది. అయినప్పటికీ ఇరు దేశాల మధ్య సందేశాలు, పరస్పర మార్పిడులు కొనసాగుతున్నాయని తెలిపింది. తమ ఆందోళనలను అమెరికాకు తెలియచేశామని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాగ్చి పత్రికా సమావేశంలో తెలిపారు.పాకిస్తానీ మధ్యవర్తి ద్వారా సందేశాల మార్పిడి సాగుతోందని చెప్పారుఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ దక్షిణ లెబనాన్పై ఇజ్రాయిల్ దాడులు కొనసాగిస్తోంది. దీంతో ఉత్తర ఇజ్రాయిల్లో మిలటరీ లక్ష్యంపై డ్రోన్తో దాడి చేసినట్లు హిజ్బుల్లా సోమవారం ప్రకటించింది.తుపాను ముందు ప్రశాంతత 'తుపాను ముందు ప్రశాంతత' అంటూ ఎఐలో రూపొందించిన ఫోటోను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇరాన్పై వైమానిక దాడులను తిరిగి ప్రారంభించే అవకాశం ఉందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన పెట్టిన ఈ ఫోటో పెట్టడం గమనార్హం. ఆ ఫొటోలో అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలో యుద్ధనౌకలు ప్రయాణిస్తుండగా, ట్రంప్, ఆయన పక్కన ఒక యూఎస్ నేవీ అడ్మిరల్ నిలబడి ఉన్నట్టు ఉంది. ట్రంప్ మేక్ అమెరికా గ్రేట్ అగైన్ టోపిని పెట్టుకుని ఉండగా, సముద్రంలో ఉన్న నౌకలపై ఇరాన్ జెండాలు ఉండటం గమనార్హం. దీనికి 'తుపానకు ముందు ప్రశాంతంగానే ఉంటుంది' అని ట్రంప్ క్యాప్షన్ పెట్టారు. దీంతో ఇరాన్పై మళ్లీ దాడులు మొదలయ్యే అవకాశం వుందనే ఆందోళనలు తలెత్తాయి.

## ఖరీఫ్ సాగునీటి విడుదలకు షెడ్యూల్

అమరావతి : గోదావరి డెల్టాకు జూన్ ఒకటి నుంచి సాగునీటిని విడుదల చేయనున్నట్లు మంత్రులు నిమ్మల రామానాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టుకు సాగునీటి విడుదలపై షెడ్యూల్ను అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సోమవారం విడుదల చేశారు. గాలేరు -- నగరి సుజల స్రవంతి ఆయకట్టుకు జూన్ 10 నుంచి, టిజిపి కడప (ఎస్పివిబిఆర్ కడప)కు జూన్ 15 నుంచి సాగునీటిని విడుదల చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని వంశధార ఆయకట్టుకు జూన్ 15 నుంచి, తోటపల్లి ఆయకట్టుకు, కృష్ణా డెల్టాకు జులై ఒకటి నుంచి, ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు జులై10 నుంచి, కెసి కెనాల్, తెలుగుగంగ, ఎస్ఆర్బిసి, టిబిపిఎల్ఎల్సి, తాడిపూడి, పుష్కర ప్రాజెక్టుల ఆయకట్టులకు జులై 15 నుంచి, టిబిపిహెచ్ఎల్సి ఆయకట్టుకు జులై 20 నుంచి, హంద్రీనీవా సుజల స్రవంతి ఆయకట్టుకు జులై 31 నుంచి, నాగార్జునసాగర్ ఆయకట్టు జోన్ 1 (పల్నాడు, గుంటూరు, బాపట్ల)కు జులై 31 నుంచి, జోన్-2 (ప్రకాశం, మార్కాపురం) ఆయకట్టుకు ఆగస్టు చివరి వారంలో సాగునీరు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పెన్నా డెల్టాకు ఇప్పటికే మే-4వ తేదీ నుంచి సాగునీటిని విడుదల చేశామని



వెల్లడించారు. అంతకుముందు రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, రానున్న ఖరీఫ్ సీజన్కు సాగునీటి విడుదలకు సంబంధించి షెడ్యూల్ విడుదల, విత్తనాలు, ఎరువుల లభ్యతపై వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులతో మంత్రులు సమావేశమై చర్చించారు. ఇప్పటికే కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడిక వంటి అత్యవసర పనులు చేపట్టడానికి రూ.397 కోట్లతో పనులు జరుగుతున్నాయని, ఈ పనులు మే చివరి నాటికి పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జూన్ ఒకటో తేదీకి కాలువలకు నీటిని విడుదల చేస్తున్నందున, రైతులు సాగుకు సిద్ధంగా ఉండాలని అందుకు తగ్గట్లుగా అధికా రులు, రైతులు సిద్ధంగా ఉండాలని సూచించారు.

## రామాలయ నిర్మాణంపై స్టే

'ఆకివీడు-పై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు



-- న్యూఢిల్లీ : పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయం నిర్మాణంపై సుప్రీంకోర్టు స్టేటస్ కో విధించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఆకివీడులో రామాలయ నిర్మాణాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ను సోమవారం నాడు ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ఈ వివాదానికి సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదనలు వినిపించారు. తుది తీర్పు వచ్చేంతవరకు కొత్తగా నిర్మాణాలు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలన్న శ్రావణ్కుమార్ అభ్యర్థనకు ధర్మాసనం సానుకూలంగా స్పందించింది. ఆ మేరకు ఆదేశాలు ఇస్తూ తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ వివాదానికి సంబంధించి పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్న ఆదేశించింది. ఆలయ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగిందన్న ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పెద్దపేటలో గొంతెనమ్మ దేవాలయం ఉందని స్థానికులు చెబుతున్న చోటే రామాలయ నిర్మాణ పనులను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు చేపట్టిన సంగతి తెలిసిందే.ఆయన శంకుస్థాపన కూడా చేశారు. దీనిని వ్యతిరేకిస్తున్న స్థానికులు ఆలయ నిర్మాణాన్ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. అత్యున్నత న్యాయస్థానం స్టేటస్ కో విధించింది. దీంతో రామాలయ నిర్మాణానికి తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయి. కోర్టు ఉత్తర్వుల అనంతరం న్యాయవాది జడ శ్రావణ కుమార్ మాట్లాడుతూ ఆకివీడులోని వివాదాస్పద ప్రాంతంతో ఎలాంటి మతపరమైన నిర్మాణాలు చేపట్టొద్దని కోర్టు ఆదేశించిందన్నారు. అధికారుల్ని, పోలీసుల్ని చెప్పుచేతల్లో పెట్టుకుని కొన్నేళ్ల నుంచి దళితులకు ఆరాధ్య దైవమైన గొంతెనమ్మ గుడిలో పూజలు చేస్తున్నవారి మనోభావాలు దెబ్బతీస్తూ అక్కడ రామాలయం ఉందని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.

## మచ్చ లేని వ్యక్తి మువ్వా కొండయ్య

కందుకూరు (ప్రకాశం జిల్లా) : రాజకీయాలలో డాక్టర్ మువ్వా కొండయ్య మచ్చలేని వ్యక్తిగా ఉండేవారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు చెప్పారు. ప్రకాశం జిల్లా బడేవారిపాలెం గ్రామం లో సోమవారం సిపిఎం కందుకూరు డివిజన్ సీనియర్ నాయకులు, హోమియో వైద్యులు డాక్టర్ మువ్వా కొండయ్య సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కొండయ్య కడవరకు పార్టీలో కొనసాగారని అన్నారు. పదవులే, రాజకీయాలకు గీటురాయిగా ఉండకూడదని కొనసాగిన వ్యక్తిగా కొండయ్య ఉన్నారని పేర్కొన్నారు. పొగాకు రైతులు ప్రస్తుతం సంక్షోభంలో ఉన్నారని, గతంలో రైతులు ఆందోళనతో గిట్టుబాటు ధరలను సాధించుకునే వారని అన్నారు. రైతులు గళం విప్పవలసిన అవసరం నేడు ఏర్పడిందన్నారు . పొగాకు సంక్షోభంలో ఉన్న సమయంలో టంగుటూరులో ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కాల్పులు జరిపారని, ఆ సందర్భంలో పలువురు చనిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ ఆందోళన ఫలితంగా పొగాకు బోర్డు ఏర్పడిందని, దానిని నిర్వీర్యం చేయడానికి ఈ ప్రభుత్వాలు పూనుకున్నాయని విమర్శించారు. పొగాకు సాగు జూదంలాగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఐటిసి ఆధిపత్యం పొగాకు పంటపై కొనసాగుతోందని చెప్పారు. రైతులు సమస్యలలో కూరుకుపోయి ఉన్నా, పాలకులు పట్టించుకోవడంలేదని అన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ డాక్టర్ మువ్వా కొండయ్య చదువును ప్రోత్సహించారని చెప్పారు.కమ్యూనిస్టుల పోరాటాల ఫలితమే ప్రస్తుతం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ను ప్రైవేటీకరణ చేయకుండా అడ్డుకుంటుందని చెప్పారు. మాజీ మంత్రి మానుగుంటఅని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుండే వారని చెప్పారు. ప్రస్తుతం కొనసాగుతున్న ధన ప్రభావంలో కమ్యూనిస్టులు తట్టుకొని ఉద్యమాలను ముందుకు తీసుకుపోవలసిన అవసరం నేటి సమాజానికి ఉందని పేర్కొన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి జాలా.అంజయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జివి కొండారెడ్డి, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

### పేర్ని నానీ.. ఏది పడితే
## అది మాట్లాడితే ప్రజలు నమ్మరు: కొనకళ్ల

మచిలీపట్నం: మాజీ మంత్రి పేర్ని నానిపై ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీపై తప్పుడు ప్రచారంతో ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మచిలీపట్నంలో కొనకళ్ల మీడియాతో మాట్లాడారు. "ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నామని పేర్ని నానికి ఎవరు చెప్పారు? ఫేజ్-1లో ఒక్క ఎలక్ట్రిక్ బస్సు కొనలేదని ఆయన విమర్శలు చేస్తున్నారు. రవాణాశాఖ మంత్రిగా నాని పనిచేశారు కదా.. ఫేజ్-1 నిబంధనలు తెలుసుకో. 40 లక్షలకు పైబడి జనాభా ఉన్న నగరాల్లోనే ఎలక్ట్రిక్ బస్సులు తిప్పాలని గతంలో కేంద్రం నిబంధనల్లో స్పష్టంగా పేర్కొంది. అంత జనాభా ఉన్న నగరాలు మన రాష్ట్రంలో లేవు. అందుకే ఆనాడు రాష్ట్రానికి ఆ బస్సులు రాలేదు.ఫేజ్-2లో జగన్ 100 బస్సులు ఎవరి జేబులోని డబ్బులు తీసి కొన్నారో పేర్ని నాని చెప్పాలి. ఆ బస్సుల్లో ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి మరీ నడిపామని ఆయన పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు.

## అరటిలో పి ఎండి ఎస్ భలా.

రైతు సాధికార సంస్థ
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి. బాబురావు



ప్రజాస్వామ్యం/పాచి పెంటమే 18:పాచిపెంట మండలం కోటికి పెంట గ్రామంలో అశోక్ రైతు పొలం ప్రదాన పంట అరటిలో పి ఎం డి ఎస్ (నవధాన్యాలు)వలన కలుగు లాభాలు రైతును అడిగి తెలుసుకోవటం జరిగింది. అదే సమయంలో లోపక్కన కాలిగా ఉన్న పొలంలో వున్న వేడిని, పి ఎం డి ఎస్ వేసిన పొలం లో చల్లదనాన్ని రైతులు గమనించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రధాన పంట లో అంతర పంటలు సాగు చేయడం వలన అదనపు ఆదాయం రైతులు పొందడం జరుగుతుందన్నారు.సకల జీవరాసులు మునుగడ ఆరోగ్య కరంగా ఉండాలన్నా, పర్యావరణ పరిరక్షణకు మరియు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పొందాలంటే ప్రకృతి వ్యవసాయం చేయడమే ఏకైక మార్గమని సూచించడం జరిగినది. నేటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జరుగుతుందని అటువంటి అప్పుడు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు వినియోగంతోనే సాధ్యపడుతుందన్నారు.అరటిలో మొక్క తోటలో అయిన వేసుకుని గొప్ప చేసుకోవాలి. లేదా పి ఎం డి ఎస్ వేసిన తరువాత కూడా నవధాన్యాలు వేసుకోవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అందరు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగినది. రీజనల్ తిమోటిక్ లీడ్ ( ూ ) కే. ప్రకాష్ అమ్మ వలసలో శతాబీ బయో రిసోర్స్ కేంద్రంలో వున్న ఉపకారనాలను పరిశీలించడం జరిగినది.రైతులకు ఎల్లవేలలా అందుబాటులో ఉండాలని బయో రిసోర్స్ సెంటర్ల బలోపేతం చేయాలనీ సూచించడం జరిగినది. రీజనల్ టెక్నికల్ అధికారి(ూ ) లిజి .హేమసుందర్లిమాట్లాడుతూ ఎల్ నినో తట్టుకునే విధంగా విత్తన బంతులు తయారీ చేసుకుని పొలం లో వేసుకోవాలన్నారు. వర్షాలు కురిసిన, కురవక పోయిన తట్టుకునే విధంగా విత్తనాలు మొలకెత్తు తాయి అని చెప్పటం జరిగింది . ప్రకృతి వ్యవసాయ ప్రబందకులు(లిడి పి ఎం ) ఎం.శ్రావణ్ కుమార్ నాయుడులిమాట్లాడుతూ ప్రతి పంటలో పి ఎం డి ఎస్ వేసుకుని ప్రధాన పంటను కాపాడుకుని అలాగే అదనంగా ఆదాయం కూడా సుకోవచ్చును అని చెప్పటం జరిగినది. ఈ కార్యక్రమం లో జి .సత్య వతి, మండల వ్యవసాయ అధికారి అనురాధ , లు అన్న పూర్ణ, గణేష్ శరత్ చంద్ర రైతులు పారమ్మ ,అశోక్ , అప్పల నాయుడు ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కలుగొట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## ఉచిత హోమియో మెడికల్ క్యాంపు



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమిలి కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 93వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించారుఈ మెడికల్ క్యాంపు లో 75 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హోమియో మందులు ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి జగన్నాధ రావు, టి జె మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే ఎస్ ఎన్ మూర్తి, కె చంద్ర శేఖర్, కే వి భానోజిరావు, , కే శ్రీనివాసరావు, కే చంద్ర శేఖర్ మరియు ఫౌండేషన్ సభ్యులు వి రాంబాబు వి గంధ రాము, ఎం శంకర్ ఎన్ కిషోర్, దివ్య, భారతి,వి తాతాజీ పాల్గొన్నారు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార
## వ్యవస్థకు మూడు అర్జీలు

భీమునిపట్నం ప్రజాస్వామ్యం ,జీవీఎంసి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంకు 03 అర్జీలు వచ్చాయని జోనల్ కమిషనర్ ఎం విజయ్ కుమార్ తెలిపారు వీటిలోపట్టణ ప్రణాళిక విభాగానికి-1 ఇంజనీరింగ్ విభాగానికి-2 మొత్తం మూడు అర్జీలను తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని అన్నారు

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలి.

**- దేశంలో అన్ని రాష్ట్రాల కంటే పెట్రోల్ ధర ఆంధ్రప్రదేశ్ లోనే ఎక్కువ.- పెట్రోల్ పై అదనంగా రాష్ట్ర ప్రజల నుంచి సంవత్సరానికి 3600 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుంది.- మాజీ ఎమ్మెల్యే - "బొత్స అప్పల నరసయ్య**


ప్రజాస్వామ్యం / గజపతినగరం:రాష్ట్ర ప్రభుత్వశీ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య డిమాండ్ చేశారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆధ్వర్యంలో గజపతినగరంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. తొలుత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి జాతీయ రహదారి, సిమెంట్ రోడ్, బజార్ వీధుల మీదగా స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ అప్పలరాజు కు మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య, పలువురు నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బొత్స మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సమయంలో, ధరలు పెంచేస్తున్నారని గగ్గోలు పెట్టిన చంద్రబాబు, తాము అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచబోమని హామీలు ఇచ్చిన చంద్రబాబు, ఇప్పుడు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అధికారంలో




ఉన్నప్పుడు ఒకలా అధికారంలో లేనప్పుడు మరోలా వ్యవహరించడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని బొత్స అన్నారు. అధికారం కోసం ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసగించడం లో చంద్రబాబు దిట్టన్నారు. తెలంగాణ, తమిళనాడులో లీటర్ పెట్రోల్ 103 రూపాయలు ఉండగా, మన రాష్ట్రంలో 113 రూపాయలకు ఎందుకు పెంచారన్నారు. ఈ విధంగా రాష్ట్ర ప్రజల నుంచి 3,600 కోట్లు ఏడాదికి దోచుకుంటున్నారని విమర్శించారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల వల్ల సామాన్యులపై ఆర్థికభారం పడుతుందని, నిత్యవసర సరుకులు, కూరగాయలు ధరలు భారీగా పెరుగుతాయి అని ఆయన అన్నారు. ప్రభుత్వము తక్షణమే పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో తమ పార్టీ ప్రజల తరఫున పోరాటాలు మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. అలాగే ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పై పైన మాజీ ఎమ్మెల్యే అప్పల నర్సయ్య విమర్శలు చేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని అప్పల నరసయ్య విమర్శించారు. అవాస్తవాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం మంత్రి చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మద్యం షాపులలో రేట్లు పెంచిన, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎందుకు మౌనం వహిస్తున్నారని బొత్స ప్రశ్నించారు. ఈ అదనపు వసూళ్లన్నీ మంత్రి జేబులోకి వెళ్తున్నాయనీ మాజీ ఎమ్మెల్యే బొత్స ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరుబండి జైహింద్ కుమార్, జడ్పిటిసిలు గార తౌడు,



రౌతు రాజేశ్వరి, వఱ్ఱీ నరసింహమూర్తి, ఎంపిపి చల్ల చల్లమనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పల్లి సంజీవరావు, బొద్దల చిన్నమనాయుడు, రాపాక కృష్ణార్జున, అప్పారావు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల కో- ఆర్డినేటర్ బూడి వెంకటరావు, మాజీ సర్పంచులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి



# గడువులోగా ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### ఇంచార్జి కలెక్టర్ - సేధు మాధవన్

ప్రజాస్వామ్యం / ?విజయనగరం:ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుంచి అందిన వినతులకు నిర్దేశిత గడువులోపల నాణ్యమైన పరిష్కారం చూపాలని విజయనగరం జిల్లా ఇంచార్జి కలెక్టర్ సేధు మాధవన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల్లో ఆయన స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయా శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. సమస్యల సత్వర పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదులు మళ్లీ రీ-ఓపెన్ కాకూడదని, ఒకవేళ ఏదైనా అర్జీ రీ-ఓపెన్ అయితే సంబంధిత అధికారి తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించాలని కచ్చితమైన





ఆదేశాలు జారీ చేశారు.ఈ రోజు నిర్వహించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలకు జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 188 వినతులు నమోదు కాగా.. అందులో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 72 అర్జీలు వచ్చాయి. అలాగే జిల్లా పంచాయతీ విభాగానికి 26, డీఆర్డీఏకు 19, మున్సిపాలిటీలకు 11, వైద్య ఆరోగ్య శాఖకు 6, విద్యాశాఖకు 5, స్వర్ణ వార్డు-సచివాలయాలకు 3, ఏపీఈపీడీసీఎల్‌కు 2, గృహ నిర్మాణ శాఖకు 1 చొప్పున వినతులు రాగా.. ఇతర శాఖలకు సంబంధించి మరో 43 అర్జీలు నమోదయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) సిహెచ్. సత్తిబాబుతో పాటు పలువురు డిప్యూటీ కలెక్టర్లు పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రెవెన్యూ క్లినిక్‌లో ఆర్డీవోలు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరై అర్జీలను స్వీకరించారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

### డి ఆర్ వో - సి.హెచ్. సత్తిబాబు

ప్రజాస్వామ్యం / విజయనగరం : భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వివిధ వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా 22ఏ నిషేధిత జాబితా నుండి తొలగించబడిన భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను ముగ్గురు అర్హులైన రైతులకు డిఆర్వో పంపిణీ చేశారు. తెర్లాం మండలం కగం గ్రామానికి చెందిన జగదీశ్వర్, ఆర్. ఆమదాలవలస సోమరాజుపేట గ్రామానికి చెందిన బూడి అప్పమ్మ, కొత్తవలస మండలం బలిఘట్టం గ్రామానికి చెందిన పిల్లా చంద్రరావులకు ఆయన పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు న్యాయం



జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, రెవెన్యూ శాఖ అధికారులు ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. భూ రికార్డుల పరిరక్షణ, పారదర్శకమైన సేవలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### రామలింగేశ్వర ఆలయ
## ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారం



మధురవాడ, ప్రజాస్వామ్యం మిథిలాపురి లే అవుట్ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం ట్రస్టు బోర్డు సభ్యులతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ అభివృద్ధికి సభ్యులందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ట్రస్టు బోర్డు చైర్మన్ గా ఎం. కోటేశ్వరరావును, వైస్ చైర్మన్ గా ఎం. రాజేశ్వరి లను ప్రకటించారు. సభ్యులుగా పి.భాస్కరరావు, జి.త్రిమూర్తి రాజు, ఎం. శ్రీనివాసరావు, ఎస్.గురుమూర్తి, జి.పద్మజ, జి.గిరిజలు ప్రమాణం చేశారు. జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, లొడగల అప్పారావు, మాన్యాల సోంబాబు, నాగోతి సత్యనారాయణ, చెట్టుపల్లి సన్యాసిరావు, నాగోతి సూర్య ప్రకాష్, మండా రమేష్, పిల్లా రాము, శ్రీకాంత్ రాజు, బోయి శ్రీను, నమ్మి రమణ, పోతిన ప్రసాద్, పిల్లా మోహన్ కృష్ణ, అప్పలరాము తదితరులు పాల్గొన్నారు.

### వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేసిన భీమిలి ఎమ్మెల్యే గంటా



భీమునిపట్నం ప్రజాస్వామ్యం రుషికొండ బీచ్ లో ఓషన్ వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ కు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. 1.5 ఎకరాల్లో రూ.3.35 కోట్లతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్), వి.ఎం.ఆర్.డి.ఎ. సంయుక్తంగా ఈ సెంటర్ ను నిర్మించనున్నాయి. సర్ఫింగ్, కయాకింగ్, కన్నోయింగ్, సెయిలింగ్, స్టాండ్ అప్ పాడింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్ కు అవసరమైన సౌకర్యాలు ఇక్కడ కల్పిస్తారు. ఆయా స్పోర్ట్స్ కు సంబంధించి క్రీడాకారులకు అవసరమైన శిక్షణనిస్తారు. ప్రస్తుతం రుషికొండ బీచ్ లో స్పీడ్ బోటింగ్, స్కూబా డైవింగ్, జెట్ స్కీ, వించ్ పారా సెయిలింగ్, పారా మోటార్ తదితర స్పోర్ట్స్ అందుబాటులో ఉన్నాయి. కార్యక్రమంలో శాప్ చైర్మన్ ఎ.రవి నాయుడు, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జూన్ గాలియట్, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, శాప్ డైరక్టర్లు మేడిది రాజా, బుచ్చిరాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, లొడగల అప్పారావు, శాఖారి శ్రీనివాస్, చెట్టుపల్లి సన్యాసిరావు, నాగోతి సత్యనారాయణ, లొడగల రామ్మోహన్, సారిపల్లి శ్రీనివాస్, అక్కరబోయిన రాంబాబు, నాగరాజు, దొరబాబు, నాగలక్ష్మి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు.. ఆర్థిక సమాజ అభివృద్ధికి సంకేతం...!

### టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం ప్రజాస్వామ్యం మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు శ్రీలికి ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమిలి జోన్ ఎగువపేట గ్రామం సామాజిక భవనంలో ఫిష్ వాల్యూ అడిషన్ ఫుడ్ ప్రోడక్ట్స్ మీద 90 మంది మహిళలకు 30రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి గంటా నూకరాజు, నాబార్డ్ డిడిఎమ్ సమంత్ కుమార్ లు ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలి అంటే ముఖ్యంగా ఆ ఇంటిలో ఉండే మహిళా సాధికారత ముఖ్యమని అన్నారు. నేటి కాలంలో మహిళల యొక్క పాత్ర కుటుంబంలో చాలావరకు ప్రముఖపాత్ర పోషిస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. డానికి ఉదాహరనే 33 శాతం బిల్లుకు రూకల్పన చేశారని అన్నారు.



ముఖ్యంగా మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బాగా వెనుకబడి ఉన్నాయని అన్నారు. ఇలాంటి శిక్షణలు ఏర్పాటు చేయడం ద్వారా బ్యాంకులలో రుణాలు పొంది వ్యాపార రంగంవైపు అడుగులు వేయవచ్చని అన్నారు. ఇలాంటి శిక్షణ తరగతుల ద్వారా మా మత్స్యకారుల కుటుంబాలు భలోపేతం అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా మా మత్స్యకారుల గ్రామంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీలికి ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ఎగువపేట గ్రామం తరపున గంటా నూకరాజు ధన్యవాదాలు తెలియజేసారు. నాబార్డ్ డిడిఎమ్ సమంత్ కుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణ 30 రోజులు ఉంటుందని అన్నారు. శిక్షణ పూర్తయిన మహిళలకు భరోసా ఇస్తూ సొంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకొనేలా బ్యాంకులలో రుణ సదుపాయం కల్పిస్తామని అన్నారు. అంతే కాకుండా వారు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించి వారు ఆర్థికంగా స్థిరపడేలా పూర్తి బాధ్యత నాబార్డ్ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మధు, ఏపి ఫుడ్ ప్రోసెసింగ్ డైరెక్టర్ జనార్ధన్, ఫిషరీస్ జెడి లక్ష్మణరావు, సంస్థ సెక్రటరీ జి. మాధవి, ఏపిజివిబి బ్రాంచ్ మేనేజర్ వంజరం, ఎగువపేట మత్స్యకారుల సొసైటీ అధ్యక్షులు కారి చిన్నారావు, శ్రీలికి టీమ్ మరియు స్థానిక డ్వాక్రా సంఘ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సొంత సమస్యగా భావించి తక్షణమే పరిష్కరించాలి



**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**
**దివ్యాంగులు, సామాన్య**
**ప్రజల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించిన కలెక్టర్**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మే 18 : ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని, సమస్యను అధికారులు తమ సొంత సమస్యగా భావించి, బాధ్యతాయుతంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (గ్రా+=వా) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన సామాన్య ప్రజలు, వృద్ధులు మరియు ముఖ్యంగా దివ్యాంగుల నుంచి కలెక్టర్ స్వయంగా వినతులను స్వీకరించారు. వీల్ చైర్‌పై వచ్చిన దివ్యాంగుల వద్దకు కలెక్టర్ స్వయంగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, అర్జీదారులు సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, వారి సమస్యల తీవ్రతను బట్టి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిర్దేశిత గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితిల్లో అర్జీలు రీఓపెన్ కారాదని, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని ఉద్బోధించారు. అందిన వినతుల వివరాలు కొన్ని ఇలా ఉన్నాయి. పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 70 అర్జీలుకాగా వాటిలో 44 సాధారణ దరఖాస్తులు, 26 రెవెన్యూ దరఖాస్తులు .సాధారణ దరఖాస్తులుపార్వతీపురం మండలం కొత్తవూరులో గల ఎం.పి.పి స్కూలుని మోడల్ ప్రైమరీగా మార్చాలని, అలాగే రేవటిగూడ గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని హెచ్.సోదారం దరఖాస్తును అందజేశారు.తనకు పి.ఎం.కిసాన్ నిధులు మంజూరుచేయాలని గుమ్మలక్ష్మీపురం మండలం కుంబిగూడ గ్రామానికి చెందిన ఎస్.చంద్రశేఖర్ దరఖాస్తును అందజేశారుపార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన రహీమున్నిషా బేగం అర్జీని అందిస్తూ తనకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారువీరఘట్టం మండలం పనసనందివాడకు చెందిన డి.సుకన్య పాత సదరం స్లాట్ రద్దు చేసి కొత్త సదరం స్లాట్ ను బుక్ చేసుకొనుటకు అవకాశం కల్పించాలని కోరారురెవెన్యూ దరఖాస్తులకొమరాడ మండలం కంభవలస గ్రామానికి చెందిన జి. నాగభూషణరావు తన భూమిని మీ భూమి వెబ్సైట్ లో మ్యూటేషన్ చేయాలని వినతి పత్రం సమర్పించారు.సీతానగరం మండలం సూరంపేట రెవెన్యూ పరిధిలో ఉన్న కొంతమంది రైతులు భూములలో కొంతభాగం జంఝావతి కాలువ సేకరణ భూమి క్రింద పొరపాటున ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల్లో నమోది అయిందని, తప్పులను సవరించాలని బి.చిట్టి రాజు, రైతులు అర్జీ అందజేశారుఆర్తం గ్రామ రెవెన్యూ పరిధిలో తన తల్లి పేరు మీద ఉన్న 0.50 సెంట్లు భూమిని వేరే వారి పేరు మీద ఆన్లైన్లో చూపిస్తుందని, కావున దాన్ని సరిచేయవలసిందిగా కోరుతూ కొమరాడ మండలం విక్రంపురం నుంచి జి.శివ దరఖాస్తు చేసుకున్నారు.పార్వతీపురం మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన వై.ఈశ్వరరావు వండాన వెంకటరమణ అనే వ్యక్తి చిత్తగెడ్డను జెసిబితో కప్పి, రెండు ఎకరాల విస్తీర్ణం గల గెడ్డను ఆక్రమణ చేశారని, కావున బాధ్యులపై పూర్తి దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారుఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ, అర్జీల నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# 16 మంది లబ్ధిదారులకు తీరిన దశాబ్దాల నిరీక్షణ

**-గత ఐదారేళ్లుగా నలుగుతున్న సమస్యకు తక్షణ పరిష్కారం-జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**
**22ఏ జాబితా నుంచి 15 ఎకరాల భూమి తొలగింపు-అధికారుల చుట్టూ తిరిగే అవస్థలు తప్పినట్లే-ప్రస్తుత లబ్ధిదారుల వివరాలపై కొనసాగుతున్న సమగ్ర పరిశీలన-జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మే 18 : పేద ప్రజల జీవనోపాధి కోసం గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసి ఇచ్చిన భూములకు సంబంధించిన దశాబ్దాల నాటి సమస్యను పరిష్కరిస్తూ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. దఫాల వారీగా ప్రభుత్వానికి రుణం చెల్లించినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల ఇప్పటికీ నిషేధిత భూముల (22-ఏ) జాబితాలోనే ఉండిపోయిన 16 మంది లబ్ధిదారులకు చెందిన సుమారు 15 ఎకరాల భూమిని ఆ జాబితా నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి ఉత్తర్వులను పంపిణీ చేశారు. దీంతో బాధిత రైతులకు పెద్ద ఉపశమనం లభించింది.2000వ సం.లో ప్రభుత్వం భూమి లేని పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం భూములను కొనుగోలు చేసి పంపిణీ చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ భూములకు సంబంధించి లబ్ధిదారులు వార్షిక వాయిదాల పద్ధతిలో ప్రభుత్వానికి రుణాన్ని చెల్లించాల్సి ఉండేదని, మొత్తం రుణం చెల్లించిన తదుపరి ఆ భూములపై ఉన్న ప్రభుత్వ హక్కును తొలగించే విధానం అమల్లో ఉండేదన్నారు. ఈ మధ్యలో ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా ఆ రుణాలను పూర్తిగా మాఫీ చేసినప్పటికీ.. రెవెన్యూ రికార్డుల్లో మాత్రం ఆ భూములు 22-ఏ (నిషేధిత జాబితా)లోనే కొనసాగుతూ వచ్చాయని వివరించారు. సాంకేతిక ఇబ్బంది కారణంగా తమ భూములపై సర్వహక్కులు లభించక, అత్యవసర అవసరాలకు వాడుకోలేక లబ్ధిదారులు గత ఐదారేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న సంబంధిత ఫైళ్లను త్వరితగతిన పరిశీలించేలా ఆదేశాలు జారీచేసారన్నారు. అందులో భాగంగా బాధితులకు తక్షణ న్యాయం చేయాలనే సంకల్పంతో సుమారు 15 ఎకరాల భూమిని 22-ఏ జాబితా నుండి తొలగిస్తూ తక్షణ నిర్ణయం తీసుకోవడం జరిగిందని వివరించారు. నిషేధిత జాబితా నుండి భూములను తొలగించిన నేపథ్యంలో, తదుపరి రికార్డుల క్రమబద్ధీకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. భూ పట్టాలు మొదట ఎవరి పేరుతో జారీ అయ్యాయి?, ప్రస్తుతం వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో ఎవరి పేర్లు నమోదై ఉన్నాయనే అంశాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, ప్రస్తుతం రికార్డుల్లో ఉన్నవారు అసలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులా, బంధువులా లేదా రక్త సంబంధీకులా అనే విషయాలను ధృవీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశీలన ప్రక్రియ అంతా మరో రెండు రోజుల్లో పూర్తవుతుందని, ఆ తర్వాత లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో హక్కులు సంక్రమిస్తాయని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఎగ్ కార్ట్స్ పంపిణీ చేసిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



ప్రజాస్వామ్యం/సాలూరు, మే 18 : మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరు మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మహిళా సంఘాలకు ఎగ్ కార్ట్స్ యూనిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాలుగు మహిళా సంఘాలకు రూ.2 లక్షల విలువైన నాలుగు ఎగ్ కార్ట్స్ యూనిట్లను అందజేశారు. ఒక్కో యూనిట్‌కు రూ.50 వేల ఆర్థిక సహాయంతో బండ్లు పంపిణీ చేయగా, ప్రతి యూనిట్‌కు ఒక గ్యాస్ స్టవ్, ఒక గ్యాస్ సిలిండర్‌ను కూడా ప్రభుత్వం అందజేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆర్థిక భరోసా అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత




ప్రజాస్వామ్యం/ సాలూరు మే 18: పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించిలని వైయస్సార్సీపి డిమాండ్.మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర ఆధ్వర్యంలో సాలూరు వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా తరలి వచ్చిన సాలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు. మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర ఆధ్వర్యంలో సాలూరు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని తాసిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర మాట్లాడుతూ ప్రజలను నిలువునా దోచుకుంటున్న కుటమి ప్రభుత్వం సంపద సృష్టిస్తామని చెప్పి ప్రజల సంపదను దోచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడంతో నిత్యవసర వస్తువులకు రెక్కలు వచ్చాయని తెలిపారు. ఏ హామీలతో ప్రజల మధ్యకు వచ్చారు, ఆ హామీలను తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు.

## పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని వైఎస్ఆర్సిపి భారీ ర్యాలీ




భీమునిపట్నం ప్రజాస్వామ్యం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు భీమిలి నూకాలమ్మ స్టేజ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా వెళ్లి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఆయన కుమార్తె సిరమ్మ, నియోజకవర్గ పరిశీలకుడు తైనాల విజయ్ కుమార్ ర్యాలీ కార్యక్రమన్ని ముందుండి నడిపించారు.ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ధరలు తగ్గిస్తామని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు, నారా లోకేష్ అధికారంలోకి రాగానే ఆ హామీలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ప్రజలకు ఉపశమనం కల్పించాల్సింది పోయి, 'బాదుడే బాదుడు' పాలనతో సామాన్యులపై మోయలేని భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర రూ.113.62, డీజిల్ ధర రూ.101.24కు చేరడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా వ్యాట్ విధించడం వల్లే దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్రో ధరలు ఉన్నాయని స్పష్టం చేశారు. లీటర్ పెట్రోల్‌పై 31 శాతం వ్యాట్‌తో పాటు రూ.4 అదనపు పన్ను, మరో రూపాయి రోడ్ డెవలప్‌మెంట్ సెస్ రూపంలో వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. డీజిల్‌పై 22.25 శాతం వ్యాట్‌తో పాటు అదనపు భారం వేయడం వల్ల వాహనదారులు, రైతులు, రవాణా రంగం తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెరిగిన ధరల వల్ల రాష్ట్ర ప్రజలపై ఏడాదికి సుమారు రూ.3,391 కోట్ల అదనపు భారం పడుతుందని లెక్కలతో సహా వివరించారు. పెట్రోల్‌పై రోజుకు రూ.3.29 కోట్లు, డీజిల్ వల్ల రూ.6 కోట్ల మేర ప్రజల సొమ్ము కొల్లగొడుతున్నారని ధ్వజమెత్తారు. అంతర్జాతీయ మార్కెట్ సాకులు చెప్తూ ప్రజలను సైకిళ్లు వాడాలని, కార్ పూలింగ్ చేసుకోవాలని కూటమి నాయకులు మాట్లాడటం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికల హామీలను గాలికొదిలేసి ప్రజలను పీల్చిపిప్పి చేయడం చంద్రబాబు ద్వంద్వ వైఖరిని తెలియజేస్తోందని విమర్శించారు.ఈ భారీ నిరసన ర్యాలీలో భీమిలి నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీల సభ్యులు, కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా ప్రతినిధులు, వార్డు సచివాలయ కమిటీ అధ్యక్షులు, సోషల్ మీడియా కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రజాస్వామ్యం ,విజయనగరం :ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయనగరం జిల్లా శాఖ మహిళా విభాగం, యువజన విభాగం కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈనెల 19వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ ఆఫీస్ సమీపంలో గల కె.ఎల్ పురం వద్ద గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సంఘం జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు బోండా రమేష్, గుడిస బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు సంఘం అధికార ప్రతినిధి ఉప్పల ఈశ్వరరావు పేర్కొన్నారు .ఉత్సవంలో భాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక ఉత్సవం వాల్ పోస్టర్లను మాజీ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి ఆవిష్కరించారు .సాంస్కృతిక ఉత్సవంలో భాగం గా శ్రీ ఆదినారాయణ స్మారక కళా పీఠం వ్యవస్థాపకులు గంటా లక్ష్మీ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి ,లాస్య డాన్స్ స్టూడియో వ్యవస్థాపకులు బెల్లాన రాజు ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు కార్యక్రమ సమన్వయకర్త సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు .19వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ విజయనగరం జిల్లా శాఖ మహిళా విభాగం అధ్య క్షురాలిగా సముద్రాల గిరిజ ప్రసన్న ,కార్యదర్శిగా సంధ్యాభారతి ,కోశాధికారిగా గుడిస దివ్య ,యువజన విభాగం అధ్యక్షులుగా విజ్జపు కిరణ్ కుమార్ ,కార్యదర్శిగా కొల్లా సాయి కిషోర్, ,కోశా ధికారిగా గ్రంధి కుమార్ రాజా లతోపాటు ప్రచార కమిటీ చైర్మన్ గా శ్రీకాకుళం శంకర్రావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు .

## 23 న భీమిలి నీడీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



భీమునిపట్నం ప్రజాస్వామ్యం ఈ నెల 23వ తేదీన భీమిలి నీడీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సన్ స్కూల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సన్ స్కూల్ కరస్పాండెంట్, భీమిలి నీడీ వెల్ఫేర్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కంటి వైద్య శిబిరం ఉంటుంది తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్స, కళ్ళజోడు ఇస్తామని స్థానిక ప్రజలు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# రీ-సర్వే పనుల్లో పారదర్శకత ఉండాలి




**సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లతో జాయింట్ కలెక్టర్ సమీక్ష**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మే 18 : జిల్లాలో కొనసాగుతున్న రీ-సర్వే పనులను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు మరియు తహసీల్దార్లతో ఆయన రీ-సర్వే, రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న రీ-సర్వే పనుల పురోగతిని పరిశీలించిన జాయింట్ కలెక్టర్, భూ రికార్డుల సవరణలు, ఈ-కేవైసీ, గ్రౌండ్ ట్రూతింగ్, నోటీసుల జారీ, భూ వివాదాల పరిష్కారం, మ్యుటేషన్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను జాగ్రత్తగా అమలు చేయాలని అధికారులకు తెలిపారు.ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సకాలంలో పరిష్కరించి, ఎటువంటి జాప్యం లేకుండా సేవలు అందించాలని సూచించారు. రీ-సర్వే ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలుగా గిరిజా ప్రసన్న



ప్రజాస్వామ్యం ,విజయనగరం :ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయనగరం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా సముద్రాల గిరిజా ప్రసన్న ఎంపికయ్యారు . గతంలో వాసవి క్లబ్ మహిళ విభాగం అధ్యక్షురాలుగా ,విజయనగరం కంటోన్మెంట్ ఆర్యవైశ్య సేవా సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఆమె సేవలు అందించారు .23 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ గత ఏడాది ఉపాధ్యాయ దినోత్సవవేడుకల్లో భాగంగా రాజమండ్రిలో జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇన్స్పిరేషనల్ అవార్డు తీసుకున్నారు. ఈ ఏడాది మార్చిలో హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఉత్తమ మహిళ పురస్కారాన్ని స్వీకరించారు .గతంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన మిసెస్ విజయనగరం పోటీల్లో కూడా విజేతగా నిలిచారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022